| మత్తయి సువార్త 26వ అధ్యాయము | | Matthew Chapter 26 |
|---|---|---|
| యేసు ఈ మాటలన్నియు చెప్పి చాలించిన తరువాత తన శిష్యులను చూచి వారితో – | 1 | And it came to pass, when Jesus had finished all these sayings, he said unto his disciples, |
| “రెండు దినములైన తరువాత పస్కా పండుగ వచ్చుననియు అప్పుడు మనుష్య కుమారుడు సిలువ వేయబడుటకై అప్పగింపబడుననియు మీకు తెలియును.” అని అనెను. | 2 | ***Ye know that after two days is the feast of the passover, and the Son of man is betrayed to be crucified.*** **Mark 14:1, Luke 22:1, John 13:1** |
| ఆ సమయమున ప్రధాన యాజకులును, ప్రజల పెద్దలును కయప అనబడు ప్రధాన యాజకుని మందిరములోనికి కూడి వచ్చి, | 3 | Then **assembled** together the chief priests, and the scribes, and the elders of the people, unto the palace of the high priest, who was called Caiaphas, Psa 2:2, John 11:47, Acts 4:27 |
| యేసును మాయోపాయముచేత పట్టుకొని చంపవలెనని ఏకమై ఆలోచన చేసిరి. | 4 | And consulted that they might take Jesus by subtilty, and kill him. |
| అయితే ప్రజలలో అల్లరి కలుగకుండునట్లు పండుగలో వద్దని చెప్పుకొనిరి. | 5 | But they said, Not on the feast day, lest there be an uproar among the people. |
| యేసు బేతనియలో  కుష్టురోగియైన సీమోను ఇంటిలో నున్నప్పుడు | 6 | Now when Jesus was in **Bethany**, in the house of Simon the leper, Mark 14:3, John 11:1, John 12:1 |
| ఒక స్త్రీ మిక్కిలి విలువగల అత్తరు బుడ్డి తీసుకొని ఆయన యొద్దకు వచ్చి ఆయన భోజనమునకు కూర్చొని యుండగా దానిని ఆయన తలమీద పోసెను. | 7 | There came unto him a woman having an alabaster box of very precious ointment, and poured it on his head, as he sat at meat. |
| శిష్యులది చూచి, కోపపడి – “ఎందుకు నష్టము చేయుచున్నావు? | 8 | But when his **disciples** saw it, they had indignation, saying, To what purpose is this waste? John 12:4 |
| దీనిని గొప్పవెలకు అమ్మి బీదలకీయవచ్చును గదా” అనిరి. | 9 | For this ointment might have been sold for much, and given to the poor. |
| యేసు ఆ సంగతి  తెలిసికొని “ఈ స్త్రీ నా విషయమై ఒక మంచి కార్యము చేసెను. ఈమెను మీరేల తొందర పెట్టుచున్నారు. | 10 | When Jesus understood it, he said unto them, ***Why trouble ye the woman? for she hath wrought a good work upon me.*** |
| బీదలెల్లప్పుడు మీతో కూడా నున్నారు, గాని నేనెప్పుడు మీతో కూడా నుండను. | 11 | ***For ye have the poor always with you; but me ye have not always.*** **Deut 15:11, John 12:8** |
| ఈమె ఈ అత్తరు నా శరీరము మీద పోసి నా భూస్థాపన నిమిత్తము దీనిని చేసెను. | 12 | ***For in that she hath poured this ointment on my body, she did it for my burial.*** |
| సర్వలోకమందు, ఈ సువార్త ఎక్కడ ప్రకటింపబడునో అక్కడ ఈమె చేసినదియు ఈమె జ్ఞాపకార్థముగా ప్రకటింపబడుననియు ప్రశంసించ బడుననియు మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.” అని వారితో అనెను. | 13 | ***Verily I say unto you, Wheresoever this gospel shall be preached in the whole world, there shall also this, that this woman hath done, be told for a memorial of her.*** |
| అప్పుడు ఆయన నొద్దనున్న పన్నెండుమందిలో ఒకడగు ఇస్కరియోతు యూదా, ప్రధానయాజకుల యొద్దకు వెళ్ళి – | 14 | Then one of the twelve, called Judas Iscariot, went unto the chief priests, |
| నేనాయనను మీకప్పగించిన యెడల నాకేమి ఇత్తురని వారి నడిగెను. అందుకు వారు ముప్పది వెండి నాణెములు తూచి వానికిచ్చిరి. | 15 | And said unto them, What will ye give me, and I will deliver him unto you? And they covenanted with him for **thirty** pieces of silver. Zech 11:12, Matt 27:3, Matt 27:9 |
| వాడప్పటి నుండి యేసును అప్పగించుటకు తగిన సమయము కొరకు కనిపెట్టు చుండెను. | 16 | And from that time he sought opportunity to **betray** him. Matt 10:4, Mark 14:10, Luke 22:4, John 13:2 |
| పులియని రొట్టెల పండుగలో మొదటి దినమందు శిష్యులుయేసు వద్దకు వచ్చి – పస్కాను భుజించుటకు మేము నీ కొరకు ఎక్కడ సిద్ధపరచ గోరుచున్నావని ఆయననుఅడిగిరి. | 17 | Now the first **day** of the feast of unleavened bread the disciples came to Jesus, saying unto him, Where wilt thou that we prepare for thee to eat the passover? Exod 12:14, Lev 23:6 |
| అందుకాయన “మీరు పట్టణమందున్న ఫలాని మనుష్యుని యొద్దకు పోయి, నా కాలము సమీపమైయున్నదినా శిష్యులతో కూడానీఇంట పస్కాను ఆచరించెదనని బోధకుడు చెప్పుచున్నాడని అతనితో చెప్పుడి” | 18 | And he said, ***Go into the city to such a man, and say unto him, The Master saith, My time is at hand; I will keep the passover at thy house with my disciples.*** |
| అనెను.యేసు తమ కాజ్ఞాపించిన ప్రకారము శిష్యులు చేసి పస్కాను సిద్ధపరచిరి. | 19 | And the disciples did as Jesus had appointed them; and they made ready the passover. |

| | | |
|---|---|---|
| సాయంకాలమైనప్పుడు ఆయన పన్నెండుమంది శిష్యులతో కూడ | 20 | Now when the even was come, he sat down with the twelve. |
| భోజనము చేయుచుండగా, ఆయన – "మీలో ఒకడు నన్ను అప్పగించు నని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అనెను. | 21 | And as they did eat, he said, ***Verily I say unto you, that one of you shall betray me.*** |
| అందుకు వారు బహుగా దుఃఖపడి ప్రతివాడును – నేనా ప్రభువా ? అని ఆయననడుగగా, | 22 | And they were exceeding sorrowful, and began every one of them to say unto him, Lord, is it I? |
| ఆయన "నాతో కూడా పాత్రలో చెయ్యి ముంచినవాడే నన్నప్పగించును. | 23 | And he answered and said, ***He that dippeth his hand with me in the dish, the same shall betray me.*** **Luke 22:21** |
| మనుష్య కుమారుని గూర్చి వ్రాయబడిన ప్రకారము ఆయన పోవు చున్నాడు గాని ఎవని చేత మనుష్య కుమారుడుఅప్పగించబడుచున్నాడో వానికి శ్రమ. అ మనుష్యుడు పుట్టి యుండని యెడల వానికి మేలు" అని వారితో చెప్పెను. | 24 | ***The Son of man goeth as it is written of him: but woe unto that man by whom the Son of man is betrayed! it had been good for that man if he had not been born.*** **Acts 26:22, 1st Cor 15:3 -Matt 18:7** |
| ఆయనను అప్పగించిన యూదా – బోధకుడా, నేనాయని అడుగగా ఆయన "నీవన్నట్టే" అనెను. | 25 | Then Judas, which betrayed him, answered and said, Master, is it I? He said unto him, ***Thou hast said.*** |
| వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకొని, దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి "మీరు తీసుకొని తినుడి. ఇది నా శరీరము" అని చెప్పెను. | 26 | And as they were eating, Jesus **took** bread, and blessed it, and brake it, and gave it to the disciples, and said, ***Take, eat; this is my body.*** 1st Cor 11:23 -1st Cor 10:16 |
| తరువాత ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, వారికిచ్చి, "దీనిలోనిది మీరందరు త్రాగుడి. | 27 | And he took the **cup**, and gave thanks, and gave it to them, saying, ***Drink ye all of it;*** **1st Cor 11:25** |
| ఇది నా రక్తము,అనగా పాప క్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న (క్రొత్త) నిబంధన రక్తము. | 28 | ***For this is my blood of the new testament, which is shed for many for the remission of sins.*** **Exod 24:8, Lev 17:11 -Jer 31:31 -Exod 34:7, Psa 32:1, 130:4, Matt 6:12, 9:2, Eph 1:7, 1st John 1:9** |
| నా తండ్రి రాజ్యములో మీతో కూడా నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగుదినము వరకు, ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాను" అనెను. | 29 | ***But I say unto you, I will not drink henceforth of this fruit of the vine, until that day when I drink it new with you in my Father's kingdom.*** **Acts 10:41** |
| అంతట వారు కీర్తన పాడి ఒలీవల కొండకు వెళ్ళిరి. | 30 | And **when** they had sung an hymn, they went out into the mount of Olives. |
| అప్పుడు యేసు వారిని చూచి – "ఈ రాత్రి మీరందరు నా విషయమై అభ్యంతర పడెదరు. ఏలయనగా" –"గొఱ్ఱెలు చెదరిపోవునట్లు కాపరిని హతము చేయుము" (జెకర్యా 13:7) "అని వ్రాయబడి యున్నదిగదా. | 31 | Then saith Jesus unto them, ***All ye shall be offended because of me this night: for it is written, I will smite the shepherd, and the sheep of the flock shall be scattered abroad.*** **Matt 11:6, Matt 13:57, Matt 24:10, Mark 6:3, Mark 14:27, John 6:61 Zech 13:7** |
| నేను లేచిన తరువాత మీకంటె ముందుగా గలిలయకు వెళ్ళెదను" అనెను. | 32 | ***But after I am risen again, I will go before you into Galilee.*** **Matt 28:7, Mark 16:7** |
| అందుకు పేతురు – "నీ విషయము అందరూ అభ్యంతర పడినను నేను మాత్రము అభ్యంతర పడను" అని చెప్పగా, | 33 | Peter answered and said unto him, Though all men shall be offended because of thee, yet will I never be offended. |
| యేసు – అతనిని చూచి, "ఈ రాత్రి కోడి కూయక ముందే నీవు నన్ను ఎరుగనని ముమ్మారు చెప్పెదవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అనెను. | 34 | Jesus said unto him, ***Verily I say unto thee, That this night, before the cock crow, thou shalt deny me thrice.*** **Luke 22:34, John 13:38** |
| పేతురు ఆయనను చూచి – "నేను నీతో కూడా చావవలసిన యున్నను నిన్ను ఎరుగనని ఎన్నడు చెప్పను" అనెను.శిష్యులందరు కూడా ఆలాగే అనిరి. | 35 | Peter said unto him, Though I should die with thee, yet will I not deny thee. Likewise also said all the disciples. |
| అంతట యేసు వారితో కూడా గెత్సెమనే అనబడిన ప్రదేశము నకు వెళ్ళెను. అక్కడ వారితో "మీరిక్కడనే కూర్చొని యుండుడి. నేను వెళ్ళి ప్రార్థన చేసి వచ్చెదను" అని చెప్పి, | 36 | Then **cometh** Jesus with them unto a place called Gethsemane, and saith unto the disciples, ***Sit ye here, while I go and pray yonder.*** **John 18:1** |
| పేతురును, జెబెదయి ఇద్దరు కుమారులను వెంటపెట్టుకొని పోయి, దుః ఖపడుటకును చింతా క్రాంతుడగుటకును మొదలుపెట్టెను.అప్పుడు యేసు | 37 | And he took with him Peter and the two sons of **Zebedee**, and began to be sorrowful and very heavy. Matt 4:21, Matt 10:2, Matt 20:20, Mark 1:19,20, Mark 10:35 |

| | | |
|---|---|---|
| –"మరణమగునంతగా నా ప్రాణము బహుదుఃఖములో మునిగి యున్నది మీరు ఇక్కడ నిలిచి నాతో కూడామెళకువగానుండుడి" | 38 | Then saith he unto them, *My soul is exceeding sorrowful, even unto death: tarry ye here, and watch with me.* John 12:27 |
| అని వారితో చెప్పి కొంత దూరము వెళ్ళి, సాగిలపడి, – "నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్ద నుండి తొలగిపోనిమ్ము, అయినను నా ఇష్ట ప్రకారము గాదు నీ ఇష్టప్రకారమే కానిమ్ము" అని ప్రార్థించెను. | 39 | And he went a little farther, and fell on his face, and **prayed**, saying, ***O my Father, if it be possible, let this cup pass from me: nevertheless not as I will, but as thou wilt.*** **Heb 5:7 ,Matt 20:22, Mark 14:36, John 18:11 John 5:30, John 6:38, Phil 2:8** |
| ఆయన మరల శిష్యులనొద్దకు వచ్చి వారు నిద్రించుట చూచి – "ఒక ఘడియయైనను నాతో కూడ మేల్కొని యుండలేరా ? | 40 | And he cometh unto the disciples, and findeth them asleep, and saith unto Peter, ***What,could ye not watch withme one hour?*** |
| మీరు శోధనలో పడకుండునట్లు మెలకువగా నుండి ప్రార్థన చేయుడి. ఆత్మ సిద్ధమే కాని శరీరము బలహీనము" | 41 | ***Watch and pray, that ye enter not into temptation: the spirit indeed is willing, but flesh is weak*Mark 14:38, Luke 22:40,Eph 6:18** |
| అని పేతురుతో చెప్పి మరల రెండవమారు వెళ్ళి, "నా తండ్రీ, నేను దీనిని త్రాగితేనే గాని ఇది నాయొద్దనుండి తొలగని యెడల నీ చిత్తమే సిద్ధించును గాక" అని ప్రార్థించి, | 42 | He went away again the second time, and prayed, saying, ***O my Father, if this cup may not pass away from me, except I drink it, thy will be done.*** **Matt 6:10, Luke 22:42, Acts 21:14** |
| తిరిగి వచ్చి వారు మరలా నిద్రించుట చూచెను. ఏలయనగా వారి కన్నులు భారముగా నుండెను. | 43 | And he came and found them asleep again: for their eyes were heavy. |
| ఆయన వారిని మరల విడిచి వెళ్ళి ఆ మాటలే చెప్పుచు మూడవ మారు ప్రార్థన చేసెను. | 44 | And he left them, and went away again, and prayed the third time, saying the same words. |
| అప్పుడాయన తన శిష్యులనొద్దకు వచ్చి –"ఇక నిద్రపోయి అలసట తీర్చుకొనుడి. ఇదిగో ఆ ఘడియ వచ్చినది మనుష్య కుమారుడు పాపులచేతికి అప్పగించబడుచున్నాడు | 45 | Then cometh he to his disciples, and saith unto them, ***Sleep on now, and take your rest: behold, the hour is at hand, and the Son of man is betrayed into the hands of sinners.*** |
| లెండి వెళ్లుదము, నన్ను వారికి అప్పగించు వాడు సమీపించి యున్నాడు'అనివారితో చెప్పెను. ఆయన ఇంకను | 46 | ***Rise, let us be going: behold, he is at hand that doth betray me.*** |
| మాట్లాడుచుండగా పన్నెండు మందిలో ఒకడైన యూదావచ్చెను. వానితో కూడా బహు జనసమూహము కత్తులు గుదియలు పట్టుకొని ప్రధాన యాజకులయొద్ద నుండియు ప్రజల పెద్దలయొద్దనుండియు వచ్చెను. | 47 | And while he yet spake, lo, **Judas**, one of the twelve, came, and with him a great multitude with swords and staves, from the chief priests and elders of the people. Mark 14:43, Luke 22:47, John 18:3, Acts 1:16 |
| ఆయనను అప్పగించువాడు – "నేనెవరిని ముద్దుపెట్టుకొందునో ఆయనే యేసు ఆయనను పట్టుకొనుడి" అని వారికి గురుతు చెప్పి, | 48 | Now he that betrayed him gave them a sign, saying, Whomsoever I shall kiss, that same is he: hold him fast. |
| వెంటనే యేసు నొద్దకు వచ్చి – "బోధకుడా, నీకు శుభము" అని చెప్పి ఆయనను ముద్దుపెట్టుకొనెను. | 49 | And forthwith he came to Jesus, and said, Hail, master; and **kissed** him. 2nd Sam 20:9 |
| యేసు – "చెలికాడా, నీవు వచ్చినపని చేయుము" అని చెప్పగా వారు దగ్గరకు వచ్చి ఆయన మీద పడి ఆయనను పట్టుకొనిరి. | 50 | And Jesus said unto him, ***Friend, wherefore art thou come?*** Then came they, and laid hands on Jesus and took him. |
| యేసుతో కూడా ఉన్నవారిలో నొకడు చెయ్యి చాచి కత్తి దూసి ప్రధాన యాజకుని దాసుని కొట్టి, వాని చెవి తెగ నరికెను. | 51 | And, behold, **one** of them which were with Jesus stretched out his hand, and drew his sword, and struck a servant of the high priest's, and smote off his ear. John 18:10 |
| యేసు – "నీ కత్తిని వరలో తిరిగి పెట్టుము కత్తినెత్తినవాడు ఆ కత్తితోనే మరణిస్తాడు. | 52 | Then said Jesus unto him, ***Put up again thy sword into his place: for all they that take the sword shall perish with the sword.*** **Gen 9:6, Exod 21:12, Lev 24:17, Rev 13:10** |
| ఈ సమయమున నేను నా తండ్రిని వేడుకొనలేను  నేను వేడుకొనిన యెడల పన్నెండు సేనావ్యూహముల కంటే ఎక్కువ దూతల సేనలను ఆయన పంపడా? | 53 | ***Thinkest thou that I cannot now pray to my Father, and he shall presently give me more than twelve legions of angels?*** **2nd Kings 6:17, Psa 91:11 Matt 4:11 Luke 22:43** |
| అట్లు నేను వేడుకొనిన యెడల, ఈలాగు జరుగవలె నను లేఖనము ఎట్లు నెరవేరును?" అని అతనితో చెప్పెను. | 54 | ***But how then shall the scriptures be fulfilled, that thus it must be?*** |
| | | |

| | | |
|---|---|---|
| ఆ ఘడియలోనే యేసు జన సమూహములను చూచి 'బంది పోటు దొంగమీదికి వచ్చినట్లు కత్తులతోను గుదియల తోను నన్ను పట్టుకొనవచ్చితిరా? నేను అను దినము దేవాలయములో కూర్చుండి బోధించు చున్నప్పుడు మీరు నన్ను పట్టుకొన లేదు. | **55** | In that same hour said Jesus to the multitudes, ***Are ye come out as against a thief with swords and staves for to take me? I sat daily with you teaching in the temple, and ye laid no hold on me.*** |
| అయితే ప్రవక్తల లేఖనము నెరవేరునట్లు ఇదంతయు జరిగెను." అని చెప్పెను.అప్పుడు శిష్యులందరు ఆయనను విడిచి పారిపోయిరి. | **56** | ***But all this was done, that the scriptures of the prophets might be fulfilled.*** Then all the disciples forsook him, and fled. |
| వారు యేసుని పట్టుకొని ప్రధానయాజకుడైన కయప నొద్దకు తీసుకొనిపోగా అక్కడ శాస్త్రులును పెద్దలును కూడియుండిరి. | **57** | And they that had laid hold on Jesus **led** him away to Caiaphas the high priest, where the scribes and the elders were assembled. Mark 14:53, Luke 22:54 |
| పేతురు ప్రధానయాజకుని యింటిముంగిటి వరకు ఆయనను దూరమునుండి వెంబడించి లోపలికి పోయి దీనిని అంతమేమగునో చూడవలెనని బంట్రౌతుల తోకూడా కూర్చుండెను. | **58** | But Peter followed him afar off unto the high priest's palace, and went in, and sat with the servants, to see the end. |
| ప్రధానయాజకులును మహాసభ వారందరును యేసును చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధసాక్ష్యము కొరకు వెదకుచుండిరి గాని, | **59** | Now the chief priests, and elders, and all the council, sought false witness against Jesus, to put him to death; |
| అబద్ధసాక్ష్యులనేకులు వచ్చినను వారికి సాక్ష్యమేమియు దొరక లేదు. తుదకు ఇద్దరు మనుష్యులు వచ్చి, | **60** | But found none: yea, though many false witnesses came, yet found they none. At the last came **two** false witnesses, Deut 19:15 1st Kings 21:10, Psa 27:12 |
| – వీడు దేవాలయమును పడగొట్టి మూడు దినములలో దానిని కట్టగలనని చెప్పెననిరి. | **61** | And said, This fellow said, I am able to **destroy** the temple of God, and to build it in **three** days. Matt 27:40, John 2:19 Matt 16:21, 17:23, 20:19, 27:63, Mark 8:31, 10:34, Luke 9:22, 18:33, 24:7, John 2:19 |
| ప్రధానయాజకుడు లేచి – "నీవు సమాధానమేమియు చెప్పవా? వీరు నీ మీద పలుకుచున్న సాక్ష్యమేమి" అని అడుగగా, | **62** | And the high priest arose, and said unto him, **Answerest** thou nothing? what is it which these witness against thee? Matt 27:13, John 19:10 |
| యేసు ఊరకుండెను. అందుకు ప్రధాన యాజకుడు ఆయనను చూచి "నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పుము అని జీవముగల దేవుని మీద ఆనబెట్టు చున్నాను" అనెను. | **63** | But Jesus **held** his peace, And the high priest answered and said unto him, I **adjure** thee by the living God, that thou tell us whether thou be the **Christ**, the Son of God.Isa 53:7, Matt 27:12, John 19:9, 1st Pet 2:23 Lev 5:1, 1st Sam 14:24 |
| అందుకు యేసు–"నీవన్నట్టే,ఇది మొదలుకొని మనుష్య కుమారుడు – సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండి యుండుటయు, ఆకాశ మేఘారూఢుడై వచ్చుటయు మీరు చూచెదరు" అని చెప్పగా, | **64** | Jesus saith unto him, ***Thou hast said: nevertheless I say unto you, Hereafter shall ye see <u>the Son of man sitting on the right hand</u> of power, and <u>coming in the clouds of heaven.</u>*** **Psa 110:1 Dan 7:13** |
| ప్రధానయాజకుడు తన వస్త్రము చింపుకొని, "వీడు దేవదూషణ చేసెను మనకిక సాక్ష్యులతో పనియేమి? ఈ దూషణ మీరందరు ఇప్పుడు విన్నారు. | **65** | Then the high priest **rent** his clothes, saying, He hath spoken blasphemy; what further need have we of witnesses? behold, now ye have heard his blasphemy. 2nd Kings 18:37, 2nd Kings 19:1 |
| మీకేమి తోచుచున్నది?" అని అడుగగా, వారు – "వీడు మరణమునకు పాత్రుడు" అనిరి. | **66** | What think ye? They answered and said, He is guilty of **death**. Lev 24:16, John 19:7 |
| అప్పుడు వారాయన ముఖముమీద ఉమ్మి వేసి ఆయనను గుద్దిరి, కొందరు ఆయనను అరచేతులతో కొట్టి – | **67** | Then did they **spit** in his face, and buffeted him; and others **smote** him with the palms of their hands, Job 30:10, Isa 50:6, Isa 53:3, Matt 27:30, Luke 18:32 Micah 5:1, Luke 22:63 |
| "క్రీస్తూ, నిన్ను కొట్టిన వారెవరో ప్రవచింపుము" అనిరి. | **68** | Saying, **Prophesy** unto us, thou Christ, Who is he that smote thee? Mark 14:65 |
| పేతురు వెలుపల ముంగిట కూర్చొని యుండగా, ఒక చిన్నది వచ్చి, "నీవును గలిలయుడగు యేసుతో నుంటివి గదా?" అని అడుగగా, | **69** | Now Peter sat without in the palace: and a damsel came unto him, saying, Thou also wast with Jesus of Galilee. |
| అతడు – "నేనుండ లేదు నీవు చెప్పుసంగతి నాకేమియు తెలియదు" అనెను. | **70** | But he denied before them all, saying, I know not what thou sayest. |
| తరువాత అక్కడి నుండి కొంత దూరము వెళ్ళినప్పుడు మరియొక చిన్నదతనిని చూచి – "వీడును నజరేయుడైన క్రీస్తుతోనుండెను" అని అక్కడునున్న వారితో చెప్పెను. | **71** | And when he was gone out into the porch, another maid saw him, and said unto them that were there, This fellow was also with Jesus of Nazareth. |
| దానికతడు – ఒట్టుపెట్టుకొని "నేనుండలేదు, నేనా మనుష్యుని ఎరుగను" అని మరియొకమారు చెప్పెను. | **72** | And again he denied with an oath, I do not know the man. |
| | **73** | And after a while came unto him they that stood by, and |

| | | |
|---|---|---|
| కొంతసేపయిన తర్వాత అక్కడ నిలిచియున్న కొందరు పేతురు నొద్దకు వచ్చి, "నిజమే – నీవును వారిలో నొకడవే. నీ పలుకు నిన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నది" అని అతనితో చెప్పిరి. | | said to Peter, Surely thou also art one of them; for thy speech bewrayeth thee. |
| అప్పుడతడు ఆ మనుష్యుని నేనెరుగనని శపించు కొనుటకును ఒట్టు పెట్టుకొనుట కును మొదలుపెట్టెను. వెంటనే కోడికూసెను. | **74** | Then began he to curse and to swear, saying, I know not the man. And immediately the cock crew. |
| కనుక "కోడి కూయక మునుపు నీవు నన్నెరుగనని ముమ్మారు చెప్పెదవు" అని యేసు తనతో అనిన మాటను పేతురు జ్ఞాపకము తెచ్చుకొని వెలుపలికి పోయి సంతాపపడి ఏడ్చెను. | **75** | And Peter remembered the word of Jesus, which said unto him, Before the cock crow, thou shalt deny me thrice. And he went out, and wept bitterly. |